


పులిచింతల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 44.2813 టీఎంసీలు. ఎగువ నుంచి 1,580 క్యూసెక్కులు వస్తుండగా, దిగువకు 200 క్యూసెక్కులు వదులుతున్నారు.



సాగునీటి సమాచారం

తాడేపల్లిరూరల్ (దుగ్గిరాల) : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద సోమవారం 1,016 క్యూసెక్కులు విడుదల చేశారు. కొమ్మ మూరు కాల్వకు 813 క్యూసెక్కులు వదిలారు.

కరోనా



గుంటూరు మెడికల్: జిల్లా వ్యాప్తంగా సోమవారం కరోనా పాజిటివ్ కేసు ఒక్కటీ నమోదు లేదు. ఎక్కడా మరణాలు సంభవించలేదు.

న్యూస్‌రీల్

నేడు జెడ్పీలో విశ్రాంత ఉపాధ్యాయుల రాష్ట్ర సదస్సు

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరులోని జెడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం 10 గంటలకు విశ్రాంత ఉపాధ్యాయ సంఘ ఆధ్వర్యంలో "విశ్రాంత ఉపాధ్యాయ సంక్షేమం–ప్రభుత్వ బాధ్యతలు'' అనే అంశంపై రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు సంఘ రాష్ట్ర అడ్‌హాక్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీవీఎస్ మణి, బి.కాశీవిశ్వేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సదస్సులో ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీలు కేఎస్ లక్ష్మణరావు. టి.కల్పలత, మాజీ ఎమ్మెల్సీలు గాదె శ్రీనివాసుల నాయుడు, ఏఎస్ రామకృష్ణ, ఖజానా శాఖ డైరెక్టర్ ఎన్.మోహనరావు, ఏపీ ఓపెన్ స్కూల్ డైరెక్టర్ కేవీ శ్రీనివాసులురెడ్డి, ఎంప్లాయీస్ హెల్త్‌కేర్ అధికారులు పాల్గొనన్నున్నారని తెలిపారు. అలాగే గుంటూరు, పల్నాడు జిల్లాల డీటీఓలు, ట్రెజరీ అసోసియేషన్ నాయకులు పాల్గొంటారని పేర్కొన్నారు. సదస్సు అనంతరం రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని తెలిపారు.

జిల్లాలో తొలి గణతంత్ర దినోత్సవం వైభవంగా చేద్దాం

అధికారులతో కలెక్టర్ శివశంకర్



నరసరావుపేట: పల్నాడు జిల్లా ఏర్పాటైన తర్వాత తొలిసారిగా ఈనెల 26న నరసరావుపేటలోని డీఎస్‌ఏ స్టేడియంలో గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో గణతంత్ర ఉత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేదిక ఏర్పాటు, వీఐపీల గ్యాలరీ, మీడియా, పబ్లిక్ గ్యాలరీల ఏర్పాటుకు ఇన్‌చార్జిలను నియమించి పనులు పూర్తిచేయాలని సూచించారు. శాఖల వారీగా అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శకటాల ప్రదర్శనకు చర్యలు చేపట్టాలన్నారు. దేశభక్తిని చాటేలా సాంస్కృతిక ప్రదర్శనలు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, డీఆర్వో వినాయకం పాల్గొన్నారు.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం 577.40 అడుగుల వద్ద ఉంది. ఇది 275.5168 టీఎంసీలకు సమానం. కుడి కాలువకు 9,567, ఎడమ కాలువకు 7,852, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33,642, ఎస్ఎల్‌బీసీకి 2,400, వరద కాలు వకు 320 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మొత్తం ఔట్‌ఫ్లోగా 53,781 క్యూసెక్కులు విడుదలవుతోంది. శ్రీశైలం నుంచి వచ్చే నీటిచేరిక పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 852.80 అడుగుల వద్ద ఉంది. ఇది 86.2942 టీఎంసీలకు సమానం.

ఫిష్ ఆంధ్ర స్టాళ్ల లక్ష్యాలు సాధించండి

అధికారులకు జేసీ శ్యామ్‌ప్రసాద్ ఆదేశం



నరసరావుపేట: జిల్లాలో ఫిష్ ఆంధ్ర స్టాళ్ల ఏర్పాటులో లక్ష్యాలు సాధించాలని జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఫిష్ ఆంధ్ర కార్యక్రమం పురోగతిపై అధికారులతో జేసీ సమీక్ష నిర్వహించారు. దీనిపై జిల్లా మత్స్యశాఖాధికారి ఎస్.సంజీవరావు ఇప్పటి వరకు జరిగిన పురోగతి గురించి జేసీకి వివరించారు. జిల్లాలో మొత్తం 80 యూనిట్లు లక్ష్యం కాగా 81 మంది లబ్ధిదారులు తమ వాటాను సంబంధిత బ్యాంకుల్లో జమ చేశారన్నారు. వారిలో పూర్తిస్థాయి వాటా జమచేసి షాపులు సిద్ధంగా ఉన్న 30 మంది లబ్ధిదారుల బ్యాంకులకు మత్స్యశాఖ అనుమతి ఉత్తర్వులు మంజూరు చేశామని పేర్కొన్నారు. మిగిలిన లబ్ధిదారులు షాపు, స్థలం కోసం ఆర్టీసీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ విభాగాల వారి అనుమతి కోసం ఉత్తరం రాశామని పేర్కొన్నారు. వారు అనుమతి మంజూరు చేసిన వెంటనే ఫిష్ ఆంధ్ర స్టాళ్ల ఏర్పాటు సాధ్యమవుతుందని వివరించారు. స్టాళ్ల ఏర్పాటులో డీఆర్‌డీఏ పీడీ, మెప్మా పీడీల ద్వారా కొన్ని యూనిట్లకు స్త్రీ నిధి రుణాలు మంజూరు చేసి యూనిట్ల స్థాపనకు సహకరించాలని కోరామని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్టీసీ, డీఆర్‌డీఏ, మెప్మా, లీడ్‌బ్యాంకు మేనేజర్, జీడీసీసీ సీఈఓ పాల్గొన్నారు.



సత్తెనపల్లిలో కేక్ కట్ చేస్తున్న మంత్రి అంబటి రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు

‘ప్రజా సంకల్పం’తోనే నవరత్నాలు

- రాష్ట్రంలో ప్రతి ఇంటికీ సంక్షేమం
- రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు
- జన హృదయ నేత పాదయాత్రకు నాలుగేళ్లు పూర్తి

సత్తెనపల్లి: ప్రజా సంకల్ప యాత్ర స్ఫూర్తితోనే నవరత్న పథకాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం అంబటి కేక్ కట్ చేసి మాట్లాడారు. ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలు చెప్పిన సమస్యలను పరిగణనలోకి తీసుకొని ఆ అనుభవాలతోనే సంక్షేమ పథకాలను సీఎం అమలు చేస్తున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కులాలు, మతాలు, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రజలకు మరింత చేరువయ్యేలా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. గత ప్రభుత్వాలలో ప్రజలు ఏ అవసరం వచ్చినా జన్మభూమి కమిటీలు, గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా గ్రామ సచివాలయాల ద్వారానే ప్రజలకు నిర్ణీత గడువులోగా పనులు జరిగేలా తమ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. గతంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల కష్టాలను తెలుసుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. తిరిగి ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలను ప్రజాసంకల్పయాత్ర ద్వారా నేరుగా తెలుసుకొని వాటిని శాశ్వత ప్రాతి పదికన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఒక పక్క అభివృద్ధి మరో వైపు సంక్షేమంతో ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు అండగా ఉన్నారని, ఇందులో ఎటువంటి సందేహం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రజలకు సీఎం సుపరిపాలన అందిస్తున్నారని, ప్రతి ఇంటికీ నవరత్న పథకాలను అందిస్తూ వారి జీవనస్థితిగతులను మెరుగుపరుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాయపాటి పురుషోత్తమరావు, వ్యవసాయ సలహా మండలి రాష్ట్ర సభ్యుడు కళ్ళం విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, గుజ్జర్లపూడి సతీష్, నాయకులు సహారా మౌలాలి, ఆకుల హనుమంతరావు కూకట్ల శ్రీను, వల్లెం నరసింహారావు, నందిగం యల్లమంద, పింగళి హరినాథ్‌రెడ్డి, కొణతం స్వాతి తదితరులు పాల్గొన్నారు.

12న జరిగే జాబ్‌మేళాను ఉపయోగించుకోండి

జేసీ రాజకుమారి

గుంటూరు వెస్ట్: జాబ్‌మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. తెనాలిలో ఈనెల 12న జరగనున్న జాబ్‌మేళా పోస్టర్‌ను జేసీ, అధికారులు సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో ఆవిష్కరించారు. జేసీ మాట్లాడుతూ అనుభవం, ఉద్యోగార్హతలను బట్టి రూ.12 నుంచి రూ.35 వేల వరకు జీతం ఇస్తారని పేర్కొన్నారు. 18 ప్రముఖ కంపెనీ ప్రతినిధులు సెలక్షన్స్‌లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో డీఆర్వో చంద్రశేఖరరావు, డెప్యూటీ కలెక్టర్ భాస్కర నాయుడు, గుంటూరు ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, ఎంప్లాయ్‌మెంట్ అధికారి రఘు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రణయ్ పాల్గొన్నారు.



జాబ్‌మేళా వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జేసీ రాజకుమారి, అధికారులు

ప్రతిభాశీలుర ప్రోత్సాహానికే ఉపకార వేతనాలు



ఉపకారవేతనాలు అందుకున్న విద్యార్థులతో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, కౌండిన్య ట్రస్టు చైర్మన్ నారాయణ, గుంటూరు కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఎస్పీ ఆరిఫ్ హఫీజ్, ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కాంతిరాణా తదితరులు

- కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో గవర్నర్ చేతుల మీదుగా పంపిణీ
- 450 మంది విద్యార్థులకు రూ.18 లక్షల విలువైన చెక్కులు
- ఐఏఎస్ అకాడమీ భవనం ప్రారంభోత్సవం

పెదకాకాని: ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకే ఉపకారవేతనాలు పంపిణీ చేస్తున్నట్టు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ ఈవీ నారాయణ అన్నారు. పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 450 మంది విద్యార్థులకు 18 లక్షల రూపాయల నగదు స్కాలర్‌షిప్‌ల రూపంలో అందజేశారు. కౌండిన్య ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 17వ స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ ఈవీ నారాయణ మాట్లాడుతూ చదువులో రాణిస్తున్న విద్యార్థులను మరింత ప్రోత్సహిస్తూ గత 17 ఏళ్లుగా స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ట్రస్టు నిర్వహణకు రూ.2 లక్షలు అందజేస్తున్నట్లు ప్రకటించడం శుభసూచికమన్నారు. అలాగే క్లర్క్ నుంచి సివిల్స్ ఉద్యోగాల వరకూ పోటీ పరీక్షలు రాసే విద్యార్థులను తీర్చిదిద్దేందుకు నిర్మించిన కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనాన్ని గవర్నర్ చేతుల మీదుగా ప్రారంభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. చదువుకున్న విద్యార్థులను ఉద్యోగాలు సాధించేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ అకాడమీ కృషి చేస్తుందన్నారు. కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్, కౌండిన్య ఐఏఎస్ అకాడమికీ మూల స్తంభాలుగా నిలిచిన దాతలను కొనియాడారు. ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాలను పలువురు ప్రముఖులు కొనియాడారు. అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీని ప్రారంభించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా విద్యార్థులు తరలి వచ్చి ప్రతిభా స్కాలర్‌షిప్‌లు అందుకున్నారు. కార్యక్రమంలో గవర్నర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోడియా, కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనర్ తాతా కాంతిరాణా, గుంటూరు ఎస్పీ కె.ఆరిఫ్ హఫీజ్, విశ్రాంత కమర్షియల్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ వై.సత్యనారాయణ, ట్రస్టు ప్రతినిధులు వాకా రాంగోపాల్‌గౌడ్, జల్లెడ శ్రీనివాసరావు, వడ్డెంగుంట సుబ్బారావు, పాండి శివన్నారాయణ, బెల్లంకొండ సదాశివరావు, పీతా సుబ్బరామయ్య, పామర్తి సాంబశివరావు, ఆర్డీఓ ప్రభాకరరెడ్డి, తహసీల్దార్ పి.రత్నం, ఎంపీడీఓ బి.వి.మల్లేశ్వరరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. పెదకాకాని సీఐ బండారు సురేష్‌బాబు పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ధూళిపాళ్లను నిలదీసిన మహిళ

- స్పందన వద్ద మాజీ ఎమ్మెల్యేకు షాక్
- టీడీపీ నేతలు వేధిస్తున్నారంటూ ఫిర్యాదు
- చూసీచూడనట్టు వదిలేయడం సరికాదని ఆవేదన



మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రను ఆపి మాట్లాడుతున్న విజయలక్ష్మి

గుంటూరు వెస్ట్: స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసేందుకు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చిన పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రను ఓ మహిళ నిలదీసింది. టీడీపీ స్థానిక నాయకులు తనను వేధిస్తున్నారని, మీరు చూసీ చూడనట్లు వదిలేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలి కథనం ప్రకారం పెదకాకాని మండలం నంబూరుకు చెందిన దళిత మహిళ వి.విజయలక్ష్మికి 2000 సంవత్సరంలో 3 సెంట్ల స్థలం కేటాయిస్తూ అప్పటి తహసీల్దార్ డీకే పట్టా జారీ చేశారు. ఆమె 6 నెలల క్రితం ఆ స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు రూ.లక్షలు వెచ్చించి పునాదులు తీయించడంతోపాటు భవవ నిర్మాణ సామగ్రి తెచ్చుకున్నారు. అయితే అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు సాల్మన్, కిషోర్ ఇంటి నిర్మాణ పనులు ఆపించారు. స్థానిక అధికారులకు విజయలక్ష్మి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందనలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన నరేంద్రను చూసి తన ఆవేదనను వివరించింది. ధూళిపాళ్ల అనుచరులు టైమ్ అవుతుంది వెళ్లాలి అన్నా.. తన బాధ కూడా వినాలని సుమారు 15 నిమిషాలు ఆపి తాను వెంట తెచ్చుకున్న అర్జీలను ఇచ్చింది. చేసేది లేక తాను విచారిస్తానని చెప్పి నరేంద్ర వెళ్లి పోయారు.

టీడీపీ నేతల వల్లే అన్యాయం

బాధిత మహిళ విజయలక్ష్మి మాట్లాడుతూ తనకు గ్రామంలోని టీడీపీ నాయకుల వల్లే అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని స్పందనలో ఫిర్యాదు చేసేందుకు వచ్చానని చెప్పారు. ధూళిపాళ్ల నరేంద్ర గతంలో తమ గ్రామానికి వచ్చినప్పుడు సమస్య వివరించానని, అయినా స్పందన లేదని కన్నీళ్లు పెట్టుకున్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారికి ఫిర్యాదు చేశారు.

ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరించండి

కలెక్టర్ శివశంకర్



స్పందనలో ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్

నరసరావుపేట: ప్రజా సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎల్.శివశంకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ ప్రజల నుంచి 131 వినతులను స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించడం కోసం అధికారులంతా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 131 ఫిర్యాదులు ప్రజల నుంచి వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు అందించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, డీఆర్వో వినాయకం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అర్జీదారులకు పల్నాడు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో ఉచిత అన్నదానం చేశారు

పీర్లమాన్యం ఎక్కడ ఉందో తెలియజేయండి

లింగంగుంట్ల అగ్రహారంలో పీర్లమాన్యంకు 11 ఎకరాల స్థలముంది. భూ సర్వే ద్వారా ఆ పొలం ఎక్కడుందో తెలియజేసి దాని పరి రక్షణకోసం వక్ఫ్ బోర్డుకు అప్పజెప్పాలి.

–షేక్ మస్తాన్‌వలి, కరిముల్లా, మౌలాలి, ఎంఐఎం నాయకులు

పొలం కౌలుకు తీసుకొని ఆన్‌లైన్ చేసుకున్నారు

మా అమ్మ పేరున 2.50 ఎకరాల డీకే పట్టాభూమి ఉంది. దానిని ఓ వ్యక్తి కౌలుకు చేసుకుంటూ 2016లో పాస్‌పుస్తకాలు పుట్టించుకుని తన పేరుపై తన కుమారుల పేరుపై ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకున్నాడు. పొలంలోకి రానీయట్లేదు. మా పొలం మాకు ఇప్పించండి.

– దొప్పనపూడి నాసరయ్య, భూమాయపాలెం, నూజెండ్ల మండలం

వ్యాధి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించండి

జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి డాక్టర్ హనుమంతరావు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి హనుమంతరావు

సాక్షి ఎఫెక్ట్

బాపట్లటౌన్: పశువుల్లో లంపీ స్కిన్ వైరస్ (ముద్ద చర్మ వ్యాధి) లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించాలని జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం.హనుమంతరావు తెలిపారు. ఈనెల 8న సాక్షిలో ‘మూగ రోదన.. మరణ వేదన’ శీర్షికతో ప్రచురితమైన కథనానికి పశువైద్యాధికారులు స్పందించారు. మండలంలోని మరుప్రోలువారిపాలెంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుచేసి గ్రామంలోని తెల్లజాతి పశువులైన ఆవులు, ఎద్దులు, కోడిదూడలు, పెయ్యిదూడలకు వ్యాధి నివారణ టీకాలు వేశారు. విజయవాడకు చెందిన వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్, గుంటూరుకు చెందిన పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలకు చెందిన టెక్నికల్ సిబ్బంది పశువుల నుంచి రక్తం నమూనాలు సేకరించారు. డాక్టర్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ లంపీ స్కిన్ వైరస్ (ముద్ద చర్మ వ్యాధి) ఒక జంతువు నుంచి మరో జంతువుకు త్వరితగతిన వ్యాప్తి చెందుతుందని అన్నారు. వ్యాధి లక్షణాలు ఉన్న పశువులను దూరంగా కట్టివేయాలన్నారు. పశువైద్యశాలల్లో అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయని పశుపోషకులు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బాపట్ల పశువైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రియుడి మోసం.. వివాహిత ఆత్మహత్య

- పెళ్లిపేరుతో సహజీవనం
- రహస్యంగా మరో మహిళతో పెళ్లి
- మనస్తాపంతో ప్రియురాలి బలవన్మరణం
- అద్దేపల్లిలో ఉద్రిక్త వాతావరణం
- యువకుడిని శిక్షించాలని డిమాండ్
- నాలుగున్నర గంటల సేపు నిలిచిన వాహనాలు



అద్దేపల్లి దళితవాడ వాసులతో మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వరరావు (ఇన్‌సెట్‌లో) మృతురాలు కనపర్తి శ్రావ్య (ఫైల్)

భట్టిప్రోలు: పెళ్లి పేరుతో ప్రియుడు మోసం చేశాడని మనస్తాపం చెందిన ఓ వివాహిత బలవన్మరణానికి పాల్పడింది. పోలీసుల కథనం ప్రకారం.. భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లికి చెందిన కనపర్తి శ్రావ్యకు పదేళ్ల క్రితం పెళ్లయింది. ఈమె భర్త నుంచి విడాకులు తీసుకుని విడిగా ఇద్దరు చిన్న కుమారులతో కలిసి ఉండేది. ఈ నేపథ్యంలో అద్దేపల్లికి చెందిన రైల్వే ఉద్యోగి గాలి కిరేష్‌తో పరిచయమైంది. అది సహజీవనానికి దారి తీసింది. విజయవాడలో ఒక అపార్ట్‌మెంట్‌లో కాపురం పెట్టారు. ఈ నేపథ్యంలో శ్రావ్యకు తెలీకుండా ఐదునెలల క్రితం కిరేష్ యాజలికి చెందిన మేనత్త కూతురిని రహస్యంగా పెళ్లి చేసుకున్నాడు. ఆమెనూ విజయవాడలో మరో అపార్ట్‌మెంట్‌లో ఉంచాడు. ఈ విషయం శ్రావ్యకు తెలియడంతో ఇటీవల ఇద్దరి మధ్య గొడవలు జరిగాయి. ముగ్గురం కలసే ఉందామని పెద్దల సమక్షంలో అతను శ్రావ్యకు నమ్మబలికాడు. కిరేష్ మోహంలో పడిన శ్రావ్య తన మొదటి భర్త నుంచి విడాకులు తీసుకున్న సమయంలో భరణం ద్వారా వచ్చిన నగదు రూ.6 లక్షలు, బంగారు ఆభరణాలను అతడికి ఇచ్చింది. ఇటీవల శ్రావ్య గర్భిణి కావడంతో వీరిద్దరి మధ్య మళ్లీ కలహాలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో శ్రావ్య గత శుక్రవారం పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. దీంతో ఆమెను విజయవాడ జీజీహెచ్‌కు కిరేష్ తరలించాడు. అక్కడి నుంచి ఆమెను ప్రైవేట్ వైద్యశాలకు తరలించి తన భార్య అని చెప్పి చికిత్స చేయించాడు. విషయాన్ని శ్రావ్య అమ్మ, సోదరునికీ సమాచారం ఇచ్చాడు. ఆమె చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాన్ని తీసుకునేందుకు కిరేష్ రాకపోవడంతో అద్దేపల్లి నుంచి సంఘ పెద్దలు వెళ్లి అతడిని నిలదీయగా ఆమెకు అంత్యక్రియలు చేయాల్సిన అవసరం తనకు లేదని, ఆమె నా దగ్గరకు వచ్చి సహజీవనం చేసిందని బదులిచ్చాడు. మృతదేహాన్ని ఆదివారం రాత్రి సంఘ పెద్దలు, అద్దేపల్లి దళితవాడ వాసులు అద్దేపల్లిలోని కిరేష్ ఇంటికి తీసుకువచ్చి అక్కడే ఉంచి న్యాయం చేయాలని పట్టుబట్టారు. కిరేష్ కుటుంబ సభ్యులు పత్తా లేకపోవడంతో వారు ఆదివారం రాత్రి భట్టిప్రోలు పోలీసులను ఆశ్రయించారు. విజయవాడలో కేసు నమోదైతే ఇక్కడ మళ్లీ రిపోర్టు ఎలా తీసుకుంటామని పోలీసులు ప్రశ్నించారు.

ఆందోళనకు దిగిన అద్దేపల్లి వాసులు

దీంతో అద్దేపల్లివాసులంతా ఏకమై సోమవారం ఉదయం 10 గంటలకు బాపట్ల–భట్టిప్రోలు రహదారిలోని అద్దేపల్లి అడ్డరోడ్డు వద్ద బైఠాయించారు. న్యాయం చేయాలని నినదించారు. ఎస్‌ఐ వై.సురేష్ అక్కడకు చేరుకుని వారికి నచ్చజెప్పే యత్నం చేశారు. వాహనాలు హైవే మీదుగా వెళుతుండటంతో అక్కడకు చేరుకుని రహదారిపై బైఠాయించారు. దీంతో వాహనాలు ఇరువైపులా అధిక సంఖ్యలో నిలిచిపోయాయి. శ్రావ్య కుమారులకు న్యాయం చేయాలని, ఆమెకు కిరేష్ చేతులమీదుగా అంత్యక్రియలు చేయించాలని, అతడి కుటుంబ సభ్యులపైనా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విజయవాడలో తొలుత పోలీసులకు తన భార్య అని చెప్పిన కిరేష్ తర్వాత రిపోర్టును మార్చేశాడని, శ్రావ్య వద్ద నుంచి కిరేష్ తీసుకున్న నగదు, బంగారాన్ని రికవరీ చేయాలని కోరారు. నిందితుడిని తీసుకువచ్చి అంత్యక్రియలు చేయించే వరకు మృతదేహాన్ని అలాగే ఉంచుతామని భీష్మించారు. వేమూరు సీఐ ఎ.వెంకటేశ్వరరావు, కొల్లూరు, వేమూరు ఎస్‌ఐలు జె.శామ్యూల్ రాజీవ్ కుమార్, చౌడయ్య ఘటనాస్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. ఎట్టకేలకు నిందితుడు కిరేష్ ఆచూకీ కనిపెట్టి తీసుకొచ్చి అంత్యక్రియలు చేయిస్తామని, శ్రావ్య కుమారులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఆందోళన మధ్యాహ్నం 2:30 గంటల వరకు కొనసాగింది. దాదాపు నాలుగున్నర గంటల సేపు వాహనాలు నిలిచిపోయాయి.

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
(A State Government Undertaking)
Regd.Office: H.No.05/189, Lingumguntla Colony.. PALNADU-522601.

Lr.No.P.Admn/56(12)/Recruitment-I/2022/CSC-4 Dt.31.12.2022.

NOTIFICATION

Applications are invited from the interested and eligible local/non local candidates for recruitment of One(I) Accountant Grade III on contract basis for a period of (1) year in APSCSCL to work at the District Office, APSCSCL Palnadu through District Selection Committee headed by the Joint Collector & EOED. The vacancies are as detailed here under.

The requisite qualification and the monthly remuneration details are as follows.

SL no	Category of Post	No of posts to be recruited	Desired Qualification	Monthly Remuneration
1	Accountant Grade III	One(1)	i) CA/CMA Semi Qualified i.e., Inter Passed ii) Computer Skills	Rs.30,000/-

Maximum Age Limit. 35 years for General category and 40 years for BC/SC/ST.
The interested candidates can apply by sending their applications to mentioned mail id (dmcscpalnadu@gmail.com) and the last date for receipt of applications through self/e-mail/Post is 17.01.2023 upto 5 PM. The details of selection criteria for selection of candidates and time lines are available on the website www.apscsc.gov.in.

Sd/-
JOINT COLLECTOR & EOED, APSCSCL, PALNADU.

కన్నకొడుకే ఇంటి నుంచి తరిమేశాడు..

- జిల్లా ఎస్పీకి ఓ తల్లి ఫిర్యాదు
- స్పందనలో 67 ఫిర్యాదుల స్వీకరణ

'ఆమె వయసు 80 ఏళ్లు. భర్తలేడు. కుటుంబానికి 14 ఎకరాల పొలం ఉంది. ఇద్దరు కుమారులున్నారు. పొలం పంపకం చేసింది. 3.5 ఎకరాలు ఆమె పేరుపై ఉంచుకుంది. దానిపై వచ్చే కౌలుతో జీవనం సాగిస్తోంది. పెద్దకుమారుడు అమెరికా వెళ్లొచ్చాడు. ఇంటిలోని 12 బస్తాల కౌలు ధాన్యం తీసుకొని పొలం తన పేరుపై రాయించుకున్నాడు. ఇంటి నుంచి తరిమివేశాడు. నాలుగురోజులుగా తినటానికి తిండేలేకుండా చేశారు'. జిల్లా ఎస్పీ స్పందనలో శావల్యాపురం మండలం చినకంచర్లకు చెందిన దావులూరి వీరమ్మ ఫిర్యాదు చేసింది.

నరసరావుపేట: వివిధ సమస్యలపై ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. అదనపు అడ్మిన్ ఎస్పీ జి.బిందుమాధవ్‌తో కలసి నిర్వహించిన స్పందనలో ప్రజల నుంచి 67 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదుదారుని సమస్యపై శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో నరసరావుపేట, గురజాల, సత్తెనపల్లి డీఎస్పీలు సి.విజయభాస్కర్‌రావు, జయరాంప్రసాద్, బి.ఆదినారాయణ, దిశ డీఎస్పీ యు.రవిచంద్ర, సీఐ సుభాషిణి పాల్గొన్నారు.

స్నేహితుడే మోసం చేశాడు

స్నేహితుడని నమ్మి పాత స్టీలు వ్యాపారంలో రూ.10లక్షలు పెట్టుబడి పెట్టా. స్టీలు తరలించేందుకు ఆటో కొనిపెట్టా. లాభంలేదు, అసలుకే మోసం చేశాడు. పైసా తిరిగి ఇవ్వలేదు, లెక్కలు చెప్పడు, పెట్టిన పెట్టుబడికి తగిన సమాధానం మివ్వడు. దయచేసి చేసి చర్యలు తీసుకుని న్యాయం చేయండి.

–రెడ్డిశంకర్, మెడికల్ వ్యాపారి, నరసరావుపేట



ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

బ్యాంకు మేనేజర్, ఉద్యోగి కలసి రూ.3లక్షలు మోసం చేశారు

నాకు 20 ఎకరాల పొలం ఉంది. పసుమర్రు యూనియన్ బ్యాంకులో నేను కారు, ఆటో, పర్సనల్ లోను తీసుకున్నా. నేను తీసుకున్న రుణాన్ని మొత్తాన్ని చెల్లించా. ఖాతా వివరాలను పరిశీలిస్తే నా పేరుపై రూ.3లక్షలు వేరే ఖాతాకు జమ చేసినట్లు గుర్తించా. బ్యాంకు పాత మేనేజర్, అందులో పనిచేసే మహిళా ఉద్యోగి తన పేరుపై లోన్ అమౌంట్ రూ.3లక్షలు డ్రాచేసి వేరేవారి ఖాతాకు జమ చేసినట్లు గుర్తించా. వారు చేసిన మోసంపై కేసు నమోదు చేసి నా డబ్బులు నాకు ఇప్పించండి.

–దొప్పలపూడి అంకమ్మ చౌదరి, అడుసుమల్లి, గుంటూరులో నివాసం



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్
2వ అంతస్తు, TSRTC బిల్డింగ్ కమ్యూటర్స్ ఎమినిటీ సెంటర్ పైన, కోఠి, హైదరాబాద్ - 500095
ల్యాండ్‌లైన్ నం. (ఆఫీస్): 040-24651352 / 1325, ఇ-మెయిల్ ఐడి: sbi.05172@sbi.co.in

చరాస్తి అమ్మకం కోసం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2) క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6(2)కు సంబంధంతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద చరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ...

రిజర్వు ధర రూ.1,05,00,000/- మరియు బయానా డిపాజిట్ రూ.10,50,000/-గా ఉంటాయి.

చరాస్తుల సంక్షిప్త వివరణ, ఏవేని తెలిసిన బాకీల్లు రుణభారాలతో

ప్లాంట్ మరియు మెషినరీ: 1) మిల్క్ రిసెప్షన్ యూనిట్ (పరిమాణం-10), 2) మిల్క్ స్టోరేజ్ యూనిట్ (పరిమాణం-5), 3) ప్రాసెసింగ్ యూనిట్ (పరిమాణం-7), 4) ఘీ ప్లాంట్ మరియు బై ప్రోడక్ట్స్ యూనిట్ (పరిమాణం-9), 5) మిల్క్ ప్యాకింగ్ యూనిట్ (పరిమాణం-4), 6) స్టీమ్ సప్లయి ప్లాంట్ (పరిమాణం-1), 7) రిఫ్రిజరేషన్ మరియు కోల్డ్‌రూమ్ సెక్షన్ (పరిమాణం-16) మరియు 8) ఇతర ఆస్తులు - ఎ) సబ్-స్టేషన్ ఎక్విప్‌మెంట్, బి) డీజీ సెట్ 125 కేవీఏ, సి) ల్యాబొరేటరీ ఎక్విప్‌మెంట్, డి) సిస్టో-ఫ్లాష్, సి) క్యాన్స్ (స్టీల్) మరియు సాఫ్ట్ క్రేట్స్, డి) బల్క్ ట్రాన్స్‌పోర్టర్స్, ఇ) ఎలక్ట్రానిక్ వేమ్బ్రిడ్జ్, ఎఫ్) ఆఫీస్ ఫర్నిచర్, జి) కంప్యూటర్స్ (2 నం.లు), ప్రింటర్స్ (2 నం.లు), హెచ్) బాటిల్ కోటింగ్ మరియు లిఫ్టింగ్ మెషిన్ ఐ) ఆల్ట్రో మరియు సాఫ్ట్‌నర్ ప్లాంట్ మరియు జె) ఎయిర్ కండిషనర్.

రిజర్వు ధర: రూ.1,05,00,000/-; బయానా: రూ.10,50,000/-; బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: రూ.50,000/-
వేలం తేది: 24.02.2023; వేలం సమయం: ఉ.11:00 గం. నుండి మ.1:00 గం.
బయానా దాఖలుకు చివరి తేది: 23/02/2023న లేదా అలోగా సా.5:00 గం.లోగా

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన బాకీల్లు రుణభారాలు: లేవు	ప్రాపర్టీ ఐడి: SBIN400040002096399

... Bidders Registrationలో లేదా URL: https://www.mstcecommerce.com/auction-home/ibapi/index.jsp ... "Buyer Guide for Login & Registration" ... URL: https://ibapi.in-> ... ALL గా వేలం తేదీ ఏర్పాటు ద్వారా ఆస్తిని సెర్చ్ చేయండి, SBI Bank గా బ్యాంక్‌ను సెలెక్ట్ చేయండి ...
తదుపరి వివరాల కోసం ముందస్తు అపాయింట్‌మెంట్‌తో దిగువ తెలిపిన అధికారులను ఏదేని పనిరోజున 23/02/2023 సా.5:00 గం.లోగా సంప్రదించవచ్చు: 1) శ్రీ డి. శంకర్, అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్: మొబైల్ నం. 7680000908
2) శ్రీ గంట ప్రసాద్, మేనేజర్ : మొబైల్ నం. 9866986725

తేది: 09/01/2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, SBI, SARB, కోఠి, హైదరాబాద్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచ్
2వ అంతస్తు, TSRTC బిల్డింగ్ కమ్యూటర్స్ ఎమినిటీ సెంటర్ పైన, కోఠి, హైదరాబాద్ - 500095
ల్యాండ్‌లైన్ నం. (ఆఫీస్): 040-24651352 / 1325, ఇ-మెయిల్ ఐడి: sbi.05172@sbi.co.in

స్థిరాస్తి అమ్మకం కోసం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు సంబంధంతో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన. ... "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 24/02/2023న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు/ గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
రిజర్వు ధర రూ.1,53,00,000/- మరియు బయానా డిపాజిట్ రూ.15,30,000/-గా ఉంటాయి.

స్థిరాస్తుల సంక్షిప్త వివరణ, ఏవేని తెలిసిన బాకీల్లు రుణభారాలతో

SRO గురజాల వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నం.5040/2017 తేది 22/09/2017 ప్రకారం మెసర్స్ వాసుదేవ మిల్క్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహించు మేనేజింగ్ డైరెక్టర్లు శ్రీ కొమ్మరాజు సతీష్ మరియు డైరెక్టర్ కొమ్మరాజు శ్రావణి పేరున గల, ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, దాచేపల్లి, సర్వే నం./డి.నం.677/3 భాగంలోని ఎకరాలు 2.44 సెంట్లు లేదా 11809.60 చదరపు గజాలు లేదా 9874.36 చదరపు మీటర్ల విస్తీర్ణం గల పారిశ్రామిక భూమి మరియు భవనం కలిగిన ఆస్తి యావత్తు మరియు సరిహద్దులు:- ఉత్తరం: దాచేపల్లి నుండి తంగెడ రోడ్డు, దక్షిణం: మామిడి వెంకటేశ్వర్లు ఆస్తి, తూర్పు తాటిపర్తి సైదమ్మ ఆస్తి, పశ్చిమం: కట్టం కుమారి ఆస్తి.

రిజర్వు ధర: రూ.1,53,00,000/-; బయానా: రూ.15,30,000/-; బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం: రూ.50,000/-
వేలం తేది: 24.02.2023; వేలం సమయం: మ.2:00 గం. నుండి సా.4:00 గం.
బయానా దాఖలుకు చివరి తేది: 23/02/2023న లేదా ఆలోగా సా.5:00 గం.లోగా

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన బాకీల్లు రుణభారాలు: లేవు	ప్రాపర్టీ ఐడి: SBIN4000400018719185

... https://ibapi.in-> Bidders Registrationలో లేదా URL: https://www.mstcecommerce.com/auction-home/ibapi/index.jsp ... "Buyer Guide for Login & Registration" ... URL: https://ibapi.in-> ... ALL గా వేలం తేదీ ఏర్పాటు ద్వారా ఆస్తిని సెర్చ్ చేయండి. SBI Bank గా బ్యాంక్‌ను సెలెక్ట్ చేయండి ...
తదుపరి వివరాల కోసం ముందస్తు అపాయింట్‌మెంట్‌తో దిగువ తెలిపిన అధికారులను ఏదేని పనిరోజున 23/02/2023 సా.5:00 గం.లోగా సంప్రదించవచ్చు: 1) శ్రీ డి. శంకర్, అధీకృత అధికారి మరియు చీఫ్ మేనేజర్ : మొబైల్ నం. 7680000908
2) శ్రీ గంట ప్రసాద్, మేనేజర్ : మొబైల్ నం.9866986725

తేది: 09/01/2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, SBI, SARB, కోఠి, హైదరాబాద్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106)
5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి LHO ఎదురుగా, చాపెల్ రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500 001. ఇ-మెయిల్ : team1samb.sec@sbi.co.in

అధీకృత అధికారి : శ్రీ సి. రవిశంకర్, ఇ-మెయిల్ ఐడి: team1samb.sec@sbi.co.in, మొబైల్ నం. 8008222340

... సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్ చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (4106), 5-9-76, 2వ మరియు 3వ అంతస్తు, ప్రభాత్ టవర్స్, ఎస్‌బిఐ అమరావతి ఎల్‌హెచ్‌ఓ ఎదురుగా, చాపెల్‌రోడ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్ - 500 001, ... 31.01.2023న "ఎక్కడ ఎలా ఉన్నది", "అక్కడ అ విధంగానే" "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే స్థితిలో" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు)కు మరియు గ్యారంటార్(లు)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ...

క్ర. సం.	బ్యాంక్ పేరు	15.06.2022 నాటికి బకాయి మొత్తం	15.06.2022 వరకు జమ అయిన వడ్డీ	పూర్తి బకాయి మొత్తం
1	స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	27,37,78,611.88	14,41,21,594.12	41,79,00,206.00
2	యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	19,73,74,943.00	7,40,46,206.00	27,14,21,149.00
3	ఇండియన్ బ్యాంక్	14,88,98,381.76	8,12,32,322.92	23,01,30,704.68
			పూర్తి మొత్తం	91,94,52,059.68

రుణగ్రహీత మెసర్స్ సింధూర పేపర్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇంతకుముందు మెసర్స్ సంజయ్ క్రాఫ్ట్ పేపర్ ప్రైవేట్ లిమిటెడ్), మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పాలేటి నాగేశ్వరరావు నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తం 15.06.2022 నాటికి రూ. 91,94,52,059.68 ... + 16.06.2022 నుండి వర్తింపుతో ... వడ్డీ మరియు ఖర్చులతో కలిపి 3 కన్సార్షియం బ్యాంకుల మొత్తం బకాయిలు ...

అమ్మకానికి ఉంచిన ఆస్తుల వివరణ

ఆస్తి నం.1 (ఎ) : నున్న గ్రామం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి : స్థిరాస్తి యజమాని: శ్రీమతి కొన్నెధార భారతి సుధ, భర్త స్వర్గీయ శ్రీ కె.రమేష్‌బాబు, ... RS No. 752/1 లో 304 చ.గజాలు లేదా 254 చ.మీ. విస్తీర్ణం గల ACC ... డాక్యుమెంట్ నం. 13263/2008 తేది 08.10.2008 ప్రకారం ...
ఆస్తి నం.1 (బి) : నున్న గ్రామం, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి: ... RS No. 752/1 లో 302 చ.గజాలు లేదా 252.5 చ.మీ. విస్తీర్ణం గల ACC ... 13264/2008 తేది 08.10.2008 ప్రకారం ...

రిజర్వు ధర: రూ. 98,00,000/-, బయానా: రూ. 9,80,000/-, వేలం తేది: 31.01.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,00,000/-

ఆస్తి నం. 2 విజయవాడ టౌన్, కృష్ణా జిల్లా, ఆం.ప్ర. వద్ద ఉన్నవి: ... SRO పటమట, ... డోర్ నం. 59/A-21/4/5/2A2 ... ఫ్లాట్ నం. 101, 102 (3BHK) యావత్తు, డాక్యుమెంట్ నం. 8341/2012 తేది 30.11.2012 ప్రకారం ...

ఫ్లాట్ నం. 101, 102 (3BHK) కు సరిహద్దులు: తూర్పు: ఖాళీ, పశ్చిమం: ఖాళీ, ఉత్తరం: కామన్ కారిడార్, దక్షిణం: ఖాళీ.

రిజర్వు ధర: రూ. 56,00,000/-, బయానా: రూ. 5,60,000/-, వేలం తేది: 31.01.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

ఆస్తి నం. 3 : "తెనాలి", గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల స్థిరాస్తి యజమాని : ... గుంటూరు జిల్లా, తెనాలి, గంగానమ్మపేట, ఆంజనేయ నగర్, 9వ వార్డు, 1వ బ్లాక్, ... డోర్ నం. 7-5-1 (పాత), 7-5-26 మరియు 7-5-27 (కొత్త)తో 1264.60 చ.గ.ల విస్తీర్ణంలో ... 1500 చ.గ.ల విస్తీర్ణం గల భూమి యావత్తు. సరిహద్దులు : డాక్యుమెంట్ నం. 1911/1975 తేది : 11.07.1975 ప్రకారం : ... (88'.0"), ... (138'.0"), ... (136'.0"). (గమనికను చూడండి).

రిజర్వు ధర: రూ. 6,32,00,000/-, బయానా: రూ. 63,20,000/-, వేలం తేది: 31.01.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 1,00,000/-

ఆస్తి నం. 4 : "తెనాలి", గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల స్థిరాస్తి యజమాని : శ్రీ పాలేటి బ్రహ్మమూర్తి చౌదరి తండ్రి శ్రీ పాలేటి నాగేశ్వరరావు. ... టి.ఎస్. నం. 495లో ఎ. 2.71 సెంట్ల విస్తీర్ణం గల భూమిలో 144.95 చ.గ.ల ... 293.33 చ.గ.ల ... 271.74 చ.గ.ల ... 710 చ.గ.ల విస్తీర్ణం గల నివాస ఇంటి స్థలం ... గిఫ్ట్ డీడ్ 6855/2006, తేది : 01.12.2006 ...

రిజర్వు ధర: రూ. 92,00,000/-, బయానా: రూ. 9,20,000/-, వేలం తేది: 31.01.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

ఆస్తి నం. 5 : "తెనాలి", గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల స్థిరాస్తి యజమాని : ... గిఫ్ట్ డీడ్ 148/1980, తేది : 03.07.1980 ...

రిజర్వు ధర: రూ. 45,00,000/-, బయానా: రూ. 4,50,000/-, వేలం తేది: 31.01.2023
వేలం సమయం: ఉ. 11.00 గం.నుండి సా.4.00 గం.వరకు. బిడ్ ఇంక్రిమెంట్ : రూ. 50,000/-

... (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) ... 8885552284, ... 9440836500 ... SAMB, సికింద్రాబాద్, మొబైల్ నం. 8008222340 ...

గమనిక : అనుమ్నాపదంగా ఉన్న కేసుల స్థితి :
- S.A. No. 179 of 2021, పి. నాగేశ్వరరావు వర్సెస్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, డీఆర్‌టీ-2, హైదరాబాద్ వద్ద అపరిష్కృతంగా ఉంది.
- ఆస్తి నం. 3లో (ఆంజనేయ నగర్, గంగానమ్మపేట్, తెనాలి) ఎస్ఆర్‌బి ఎడ్యుకేషనల్ సొసైటీ మరియు SBI SAMB సికింద్రాబాద్ వారి మధ్య SA No 250/2021, DRT, విశాఖపట్నం వారు వేలం అమ్మకానికి అనుమతినిచ్చారు. ... 11.10.2023 తేదీన ఇవ్వబడుతుంది. ...

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) www.sbi.co.in, (b) https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp, (c) https://ibapi.in లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది : 09.01.2023, ప్రదేశం : హైదరాబాద్ అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

THE SALVATION ARMY EVANGELINE BOOTH COLLEGE OF NURSING
PONNUR, NIDUBROLU .ICT
APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS
TEACHERS (M.Sc Nursing Reqiured) & **CLERKS**
Pharmacist - M.Pharmacy
SALARY IS NEGOTIABLE
INTERESTED CANDIDATES CAN SEND THEIR RESUMES on or before 14th Jan-23 bellow mail ID and by hand also.
Interviews will be held on 15th Jan-23, through online.
Mail ID: ebhadnidubrolu@gmail.com or Contact Administrator for further details
79814 81724

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — రామిరెడ్డి బ్రాంచి, నరసరావుపేట, గుంటూరు జిల్లా, ఎ.పి-522601.

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారము పూర్వము ఆంధ్రా బ్యాంక్, ప్రస్తుతము యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత-1: శ్రీ దావులూరి సురేష్, తండ్రి: డి.అంజయ్య, 2-230, మెయిన్‌రోడ్డు, గోగులపాడు, గుంటూరు జిల్లా-522617, ఆంధ్రప్రదేశ్, ఇండియా. ఋణగ్రహీత-2: శ్రీ దావులూరి అంజయ్య ... 01.08.2022 ... రూ.3,07,400/- ... 01.08.2022 ...

... 4 జనవరి 2023 ...

సెక్యూరిటీ యొక్క వివరములు: గుంటూరు జిల్లా, న్యూ గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, నల్లపాడు, నల్లపాడు రైల్వేస్టేషన్ దగ్గర, డి.నెం. 449/2, 387, 386/1 నందు దస్తావేజు ప్రకారము 588.69 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.27 & 29 నకు సంబంధించిన యావదాస్తి. ప్లాట్ నెం.27కు హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ప్లాట్ నెం.18; పడమర: ప్లాట్ నెం.26, 25; ఉత్తరం: ప్లాట్ నెం.28. విస్తీర్ణము: 301.11 చ॥గ॥. ప్లాట్ నెం.29కు హద్దులు: తూర్పు: 30 అ॥ వెడల్పుగల రోడ్డు; దక్షిణం: ప్లాట్ నెం.28; పడమర: ఇతరులకు చెందిన ప్లాట్; ఉత్తరం: ఇమడుపాటి రాధమ్మకు చెందిన ఆస్తి. విస్తీర్ణము: 287.58 చ॥గ॥.

తేది : 04-01-2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశము : నరసరావుపేట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

- ఆంధ్రా, SV యూనివర్శిటీ నుండి ఇంటర్ పాసైనవారు 3సం॥రాల BSc, BCom, BA డిగ్రీ లనుపొందుటకై సంప్ర॥ శ్రీ సత్యసూర్య కాలేజీ 4/18, బ్రాడీపేట, గుంటూరు 9346446079
- 10th, ఇంటర్(ఒకేసం॥లో), డిగ్రీ(1-3సం॥లో) BA, BCom, BSc, MA, MCom, MBA, MSc (All Groups) పాస్ గ్యారంటీ శిక్షణ, సంప్ర॥ శ్రీవెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్, 2/11 బ్రాడీపేట,Gnt 8008145999
- ఆంధ్రా, SV యూనివర్శిటీ నుండి ఇంటర్ పాసైనవారు 3సం॥రాల BSc, BCom, BA డిగ్రీ లనుపొందుటకై సంప్ర॥ శ్రీ సత్యసూర్య కాలేజీ 4/18, బ్రాడీపేట, గుంటూరు 9346446079

TUTION

- 10th, Inter పాస్ గ్యారంటీ లేదా ఫీజు వాపస్, CBSE / ICSE / STATE / ISC. Sree Jaya Tution Point. 7780444132, 7799202629

ఈ పత్రికలో ప్రకటనల కొరకు సంప్రదించండి — గుంటూరు
97034 67843
97030 13015
92904 02000

REAL ESTATE

LAND FOR SALE

- రేటంగివరం జాగర్లమూడివారిపాలెం గ్రామాల మధ్యలో నేషనల్ హైవే ప్రక్కన 1/2 లేదా 1 ఎకరా స్థలం (కమర్షియల్ ల్యాండ్) అమ్మబడును ఆసక్తికలవారు కాంటాక్ట్ పాత పొగాకు కంపెనీ శ్రీరామ్ వే బ్రిడ్జి ఎదురు, రేటంగివరం ✆ 77021 38324, 96188 99078

SERVICES

- We Create High Quality Websites for your business requirments. Classified, E-Commerce, News, Etc. at 999/- only 6302252056

ASTROLOGY

- Numerology & Astrology : new born baby names, C-Section timing, Shop names, vehicleno's, Marraige compatabality, student education.Cont 9382760617

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర॥ 96590 57777
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999
- సంప్ర. సెల్: 79977 89771, బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్)
- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 90009 92521

WANTED

- గుంటూరు, కృష్ణాజిల్లాల లోని శ్రీమంతుల ఇళ్ళలో పనిచేయుటకు వర్కర్స్ కావలెను. చదువు అవసరం లేదు.జీతం:13000-18000. రూం+ భోజనం ఫ్రీ 6309095202, 7337313353
- గుంటూరు, శ్రీనివాసరావుతోట నందు ప్రముఖ లేడీస్ టైలర్స్ షాపులో వర్క్ చేయుటకు కంప్యూటర్ నందు అనుభవం గలలేడీస్‌టైలర్స్‌కావలెను 9010560789
- తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్స్ కంపెనీలో 4సం॥ Tallyలో Accounts అనుభవం గల అకౌంటెంట్ కావలెను. జీతం అనుభవంను బట్టి ఇవ్వబడును. 8977244736, 9490157852
- తెనాలి RTC బస్టాండ్‌లోని KSR సైకిల్ స్టాండ్ నందు పనిచేయుటకు వర్కర్స్ కావలెను. చదవటం వ్రాయటం తెలిసి ఉండవలెను. జీతం 10 వేలు. ✆9848099630
- బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ నందు అనుభవం కలిగిన సైట్ ఇన్‌ఛార్జ్ కావలెను. జీతం: 16000/- ఇవ్వబడును. ప్లేస్ ఆఫ్ వర్క్ గుంటూరు. మాస్టర్ మైండ్స్ కాలేజి. ఫోన్: 91000 69428
- Wanted Retired English Faculty to Work As Translators (Telugu to English) No Need to Take Classes. Salary will be Best. Contact: 89784 80429
- Wanted Male Tele Callers Cum Class Incharges Qualification Any Degree/ B.Tech, Salary: 12,000/- Master Minds College, Guntur. Contact: 91000 24059
- గుంటూరు, బోయపాలెం సమీపంలో స్పిన్నింగ్ మిల్స్‌లో సెక్యూరిటీ ఆఫీసర్, సూపర్ వైజర్, గార్డ్సు కావలెను. ఉచిత వసతి, సబ్సిడీ భోజన సదుపాయం. 9848091341, 9848176356
- వడ్డేశ్వరం, తాడేపల్లిలోని ప్రముఖ యూనివర్శిటీలో వర్క్ చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూంఫ్రీ. జీ11500 PF+ESI 6304289551, 8554081057, 9100097782, 9100096330
- ఇంపోర్టెడ్ డ్రై ఫ్రూట్స్ & నట్స్ హోల్‌సేల్ & రిటైల్‌గా మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతీ, యువకులు కావలెను. మంచి జీతం+కమీషన్. 9392291908
- Wanted Qualified & Experienced Teachers for Pre, Primary to High School Classes all Subjects Send your Resume by whatsup. 9391129999 / 8885399953. Interview & Demo. 9-01-23 from 9.30am to 5.00pm. Amaravathi School. Tadepalli
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059508586
- ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్‌టైం 1గం॥ పోస్టల్ కవర్స్‌పై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. కాల్/వాట్సాప్. 9704887227
- ఇంటిదగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000 నుంచి 20,000 వరకు జీతం. మరిన్ని వివరాలకై సంప్ర.6301728311
- అతి తక్కువ పెట్టుబడితో కంపెని నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి క్రొత్త రికార్డ్స్ వ్రాసి నందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. వివరాలకు ఫోన్ : 8465843194
- గుంటూరు, కొరిటిపాడు ప్రముఖ ఎడ్యుకేషన్ సర్వీస్ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 10,000+ఇన్సెంటివ్స్. Qul: ఏదైనడిగ్రీ 7569995555, 8374824333
- నిరుద్యోగ యువతి యువకులకు Hydలో అన్ని రంగాలలో ఉద్యోగ అవకాశములు కలవు. అ॥ 10th, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మంచి జీతం+ PF,ESI సంప్ర॥ 9493881531, 9032881531
- ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ నందు పనిచేయుటకు లేడీ హౌస్ కీపర్స్/వాష్‌రూమ్ క్లీనర్స్ అర్జెంటుగా కావలెను. మంచిజీతం. సంప్ర॥ సాయిబాబారోడ్, గుంటూరు 9492730433
- Shalome E.M School, Shalome Nagar, Gnt. Wanted Computer Teacher with MCA Degree at least 3Yrs Exp. Fluency in English is a must. Ph: 9440260961
- శ్రీ వెంకటేశ్వర కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు ఫ్రెషర్ ఫిమేల్ టెలికాలర్స్ కావలెను. వయస్సు: 25, అర్హత:ఇంటర్, డిగ్రీ, జీతం: 10-12వేలు, బ్రాడీపేట, 4/13, గుంటూరు. 9494024234
- గుంటూరు లాలాపేటలోని ప్రముఖ క్లాత్ గొడౌన్ నందు వర్క్ చేయుటకు లేడీ అకౌంటెంట్ కావలెను. ట్యాలీ + కంప్యూటర్ అనుభవం తప్పనిసరి 9885179687
- జనతా మెడికల్ కార్పొరేషన్ నందు పనిచేయుటకు Male / Female Staff కావలెను.జీతం:15000-20000,సంప్ర 9059308258, 9440262127
- వాగసాయి పెయింట్ షోరూమ్ నందు పని చేయుటకు హెల్పర్స్ అర్జెంటుగా కావలెను. మంచి జీతం + రూమ్ వసతి కలదు. సంప్ర॥ XXXసోప్ కంపెనీ ఎదురు, గోరంట్ల, గుంటూరు 9440715763
- ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను (M/F). ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి: 9063269246.
- మీ సొంత మండలాల్లో ప్రాజెక్ట్ వర్క్ చేయుటకు మండల ఎగ్జిక్యూటివ్ కావలెను. శాలరీ 20,000+TA+DA. Qly: 10th, ఇంటర్, డిగ్రీ M/F. ✆ : 99636 29467
- మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి8500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520
- ప్రముఖ బ్యాంక్ నందు పని చేయుటకు డిగ్రీ అర్హత కల CSO, క్లర్క్, క్యాషియర్, బ్యాంక్ ఆఫీసర్ అర్జెంటుగా కావలెను. (M/F) ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో సంప్రదించండి. 81068 28825.
- ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో కార్గో సూపర్‌వైజర్స్ హౌస్ కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ లోడర్స్, సెక్యూరిటీ గార్డ్స్, కావలెను. జీతం: 21K to 30K. రూం+మీల్స్ ఫ్రీ. Q: 5th to డిగ్రీ.8160675049.

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశిష్టంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.